# సంధ్య

(గతసంచిక తరువాయి)

శ్రీమతి యం. పుష్పవతీదేవి

ఆమె యిాలోకాన్ని విడిచిపోయింది. కిసన్ స్వయంగా దహన క్రియలన్నీ యథావిధిగా చేయించాడు. ఒకసారి సంధ్యవస్తుందనే ఆశతో కొన్నిరోజులు రామనగరంలో తనయింటిలో ఉండిపోయాడు, సంధ్యరాలేదు. ఒక నెల గడిచిపోయింది. లోకులేమో గొణుగుకున్నారు. కిసన్ ఆమె దుఃఖమయజీవితంఅంతా వూహించుకున్నాడు. మరుసటిదినమే మద్రాస్ వెళ్లిపోయాడు.

* * *

ఉదయమేలేచి ఒకసారి బీచ్ అంతా చుట్టివచ్చాడు కిసన్....అతనితల్లో యెన్నోతలంపులు మెలుస్తూన్నై— 'టీకప్పు'తో ఎదురుగా చిరునవ్వుతో ప్రత్యక్షమైంది. ఆప్యాయంగ అందుకుని తాగుతూ ఆమెకేసి నిశ్చలంగాచూసాడు.—

ఆనాటిసంధ్యకూ—ఇప్పుడు తనుచూస్తున్న సంధ్యకూ ఎంతవ్యత్యాసంవుంది? సర్వాంగసుందరంగావుండే సంధ్య యిానాడుచిక్కి, శల్యమై, అస్థిపంజరంలా కన్పిస్తూంది ... ఒకప్పుడు తను ప్రేమించి, పూజించినరత్నం యిానాడు ఒకతుచ్ఛుని పదదళితమై తనసమక్షంలోవుంది!—గుండె తరుక్కుపోయింది. కిసన్ కనుకొలుకుల్ని నీటిబిందువు సంధ్య చూసింది.

'కిరన్!—' కరుణాస్వరంతో అంది.

"ఎలామారిపోయావు సంధ్యా!" అతని స్వరంలో గద్గదిక ఉంది. సంధ్య చిరునవ్వుతో... అన్నిరోజులూ మనవేనా! కిసన్!— ఒకప్పుడున్నా ఆనందం యిప్పుడుందా! ఏమైనవి ఆరాత్రులు—ఆమధురతమక్షణాలు...స్వప్నాల్లో ఒకటీ నిజంకాలేదు... గాలిలో మేడలల్లే పరిణమించినై... యేమైనా యింతవరకూ ఒకేఆశతో బతుక్కువచ్చాను. 'ఒకే—ఆశ' ఎప్పుడైనా చావుసమీపిస్తే నీపాదాలిమీదే చద్దామనుకున్నాను. ఆమె నవ్వుతోంది...ఆనవ్వుల్లో ఇమిడియున్న దుఃఖం కిసన్ గ్రహించిన మీదట చాలా బాధకల్గింది.

'సంధ్యా!— ఎంత పెద్దదానివయ్యావు! ఎంత వేదాంతం నేర్చుకున్నావ్?— అన్నాడు నవ్వుతు. కిసన్ నెమ్మదిగాజరిగిన ప్రేమగాథంతా నవ్వుతూ వినిపించాడు. సంధ్యమనస్సు ఒక్కమారు రామనగరంలోని, మామిడితోపుకూ, ఆచిన్నిపూలతోటల్లోకిపోయింది. ఇద్దరూ నవ్వుకున్నారు, వెనువెంటనే దుఃఖించారుకూడా—

* * *

రాత్రి సంధ్య పండుకునేప్పుడు ప్రశ్నించింది 'కిసన్!— నాఒక్కమాటకు జవాబుచెప్తావా' ఎందుకుచెప్పను... అన్నాడు కిసన్ ముసుగుపెడుతూ,

'నీవు పెళ్ళెందుకు చేసుకోగూడదు?'

"పెళ్ళా! యిాజీవితంలో ఆమాటతలంచకు. నీవుమినహా యికనాకు జీవితంలో ఏదీఅక్కరలా!" సంధ్య నిశ్శబ్ధంగా వూరుకుంది. ఆమెకు తెలుసు తను పొందేజవాబు ఎల్లాంటిదీని—సంధ్య చాలసేపటివరకూ దగ్గుతూనేవుంది. కిసన్ ఆమెవేపుచూస్తూ కన్నుమూసాడు... ఆమెదేహస్థితి ఏమీబాగుండలా.

ఆమెసహాచర్యంలో కిసన్ కొన్నిదినాలు ఆనందంగా గడిపాడు. అతనిశిథిల జీవితానికి శాంతిదేవతలా ఆమె ప్రసన్నమైంది. ఆమెతో కలిసి, మిగిలిన జీవితమంతా పవిత్రమయంగా, శాంతిప్రథంగాను చేసుకోదలచాడు. కాని దేవుడు మరోలాతలంచాడు. ఆమెహృదయంలో తుపానుగిరేంది.....

* * *

రోజులు గడిచినకొలదీ వూళ్లో చాలాఅల్లరిగావుంది. కిసన్ పేరు ప్రతీనోటిలో ఉంటూంది. సమాజం, అంతస్థులూ, ఆచారాలు ఒక్కమారు చలించినై కిసన్ నిశ్చలంగావున్నాడు. అతనిలో ఏచలనమూలేదు. లోకంసంగతి బాగాతెలుసు. ఇదివరకు లోకంకోసం తనచేతుల్తో తానే ఉరితాడు మెడకు

తగిలించుకున్నాడు ఆదిబిగుసుకుంది. జీవనమంతా దుఃఖమయంగా పరిణమించింది.

నేటికి కొన్నిదినాలనుండీ యీసంగతిగురించే దీర్ఘంగా ఆలోచిస్తూంది సంధ్య. ఇందులో ఎంత నిజం?— ఎంతఅబద్ధం — ఉందో తెలుసుకోలేక పోయింది. ఈవాళ పూర్తిగా అర్థమైంది.

మధ్యాహ్నం లేసుఅల్లుతూండగా, కిసన్ స్నేహితులెవరో లోపలికివచ్చారు. సంధ్య తెల్లబోయిచూసింది. ఆమెవేపు దీర్ఘంగాచూస్తూ 'కిసన్ లేడా!'—అన్నారు కఠువుగా...సంధ్య తడుముకోకుండాచెప్పింది, 'నాకు యెవరూ తెలీదు...వెళ్ళండి' తెలీదా!—ఒక్కసారి గదంతా ప్రతిధ్వనించేట్టు నవ్వారు హేళనగా.— సంధ్య నేలమీద కూలబడింది...

రాత్రి సంధ్యకు జ్వరంతగిలింది. బంగారం లాంటి ఆమెశరీరాన్ని, నిర్ధయతో, పశుప్రాయంగా శిథిలంచేసిపోయాడు భర్త...డాక్టరు మందుయిస్తూన్నాడు. కిసన్ ఆమెకు ప్రాణాలుఒడ్డి సేవచేస్తూన్నాడు. డాక్టర్ చెప్పినదంతా విన్నమీదట కిసన్ ఆమెతల గుండెకుహత్తుకుని ఏడ్చాడు...ఈనాటి సంధ్యస్థితి చూచినమీదట అతనిహృదయవికలమైనది. దుఃఖం పొంగి పొర్లింది. కన్నీటిబొట్లు ఆమె విశాల లలాటంమీదపడింది. సంధ్య చిరునవ్వుతో....తలెత్తి కిసన్ మొగంకేసిచూస్తూ— "ఏడుస్తూన్నావా!" అంది, చాలాసీరియస్! అని డాక్టరు కిసన్ని హెచ్చరించాడు...సంధ్య నిరాశపడిపోయింది. తనకు అవసానదశసమీపించినట్టు తెలుసుకుంది. రాత్రి కిసన్ని పిలిచి అతనిచేతులుపట్టుకుని—'కిసన్!—' అంది కన్నీళ్ళతో—నాఒక్కకోర్కె తీరుస్తావా?

"చెప్పుసంధ్యా!—ఈలోకంలో నీకోసరం ఏదైనాచేస్తాను" అన్నాడు—

"నువ్వు ఓమారు సంసారివి కావాలనిఉంది. నిన్నాస్థితిలోచూసి తృప్తితోపోతాను"— నిశ్శబ్దంగా వూరకున్నాడు....కన్నీళ్లుజలజలరాలుతూన్నై ఏడుస్తూ—నీకోసం! నీలాంటికోసరం— ఏదైనా చేస్తాను....అన్నాడు... సంధ్య ఆనందబాష్పాలు విడిచింది—

* * *

కిసన్ పెళ్ళిజరగటం, సంధ్య ఈలోకాన్ని విడిచిపోవటం, కొత్తపెళ్లికూతురు చారుబాల రావటం, ఒకపక్షంలో జరిగినై. పూలమాలలతో నిత్యము అలంకరింపబడుతూన్న సంధ్యచాయాచిత్రం చూసి "ఆమె మీకేమవుతూందని" భర్తను ప్రశ్నించింది చారుబాల విచారంగా.

కన్నీళ్ళుతెచ్చుకుంటూ ఈమె నా జీవిత సౌభాగ్యం! నాశాంతిదేవత! ఈమెలాంటికోసరం— యింకా నేనూ — నాతోనువ్వూ బ్రతికిఉన్నాము. అన్నాడు....ఆ పవిత్రప్రేమస్మృతి వేయివెలుగుల్తో అతనిజీవితమోపధాల్ని జ్యోతిర్మయము లొనగూరుస్తుంటుంది.


మదనకామేశ్వర లేహ్యము




బలవర్ధకమయినది. మేహమునిక్కాక నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, మొదలగు వాటిని హరించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, భోగశక్తినికలిగించుటలో అప్రతిహతమయినది.

2 డబ్బీలు చాలును.

20 తులముల డబ్బీ రు. 1-12-0

రోజాపుష్ప లేహ్యము

మధురమయినది. మలబద్ధకమును ఖండించుటలో అమోఘమైనది. అజీర్ణము, గర్భవాయువు మూలవ్యాధి మొదలగు వాటిని హరించి కాలవిరేచనమును చక్కగా కలిగించును.

15 తు॥ డబ్బీ రు. 0-14-0 వి. పి. చార్జి ప్రత్యేకము.

అన్ని ఔషధముల క్యాట్లాగు ఉచితం.

పి. సి. ఎ. అండు కంపెనీ,

ఆయుర్వేదసమాజం- పెరిదేపి, నెల్లూరుజిల్లా.